


నేటి దినపత్రిక

# సూర్య

www.suryatelugudaily.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, మహబూబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ

శనివారం | 3 | ఫిబ్రవరి | 2024 | పేజీలు : 10




# ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకుని రావాలి

- నవసమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకం
- సూర్య దినపత్రిక 2024 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అ్వత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 2,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం సూర్య దినపత్రిక 2024 నూతన సంవత్సర క్యాలెండర్,డైరీ ను జిల్లా కలెక్టర్ అ్వత్ కుమార్ సింగ్ ఆవిష్కరించారు. అణగారిన వర్గ ప్రజల సమస్యలను సూర్య పత్రిక వెలుగులోకి తీసుకుని వచ్చి, ప్రజలకు ప్రభుత్వానికి వారథిగా ఉండాలన్నారు. జర్నలిస్టుల అవసరం సమాజానికి ఎంతో అవసరం అన్నారు. అనంతరం మిగతా 2లో..



## సమర్థవంతంగా విధులు నిర్వహించాలి

పంచాయతీల్లో పూర్తి అవగాహన పెంపొందించు కోవాలి

గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక దృష్టి సారించాలి

కలెక్టర్ భవేష్ మిశ్రా

2 లో



## మేడారంలో ఎయిర్‌టెల్ టవర్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

శాశ్వత ప్రతిపాదికన మూడు టవర్స్ ప్రారంభం



2 లో



# భక్తుల ఇబ్బందులు తొలగించడమే లక్ష్యం

## స్వచ్ఛ మేడారం కోసం శ్రమిస్తున్న అధికారులు

### పంచాయతీ అధికారి వెంకయ్య

ములుగు, సూర్య ప్రతినిధి/ తాడువాయి ఫిబ్రవరి 2 (మేజర్ న్యూస్): మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల జాతరలో పంచాయతీ అధికారుల పాత్ర ప్రధానమైనది. కోటి మందికి పైగా భక్తులు తరలివచ్చి మొక్కులు తీర్చుకునే మేడారం జాతరలో పరిశుద్ధమే ప్రధాన ఇబ్బందిగా ప్రతి జాతరలో కనిపిస్తుంది. భక్తులు సమర్పించే తలనీలాల నుండి వ్యర్థాల వరకు అందరి దృష్టి పారిశుధ్యం పైనే ఉంటుంది. భక్తులు ప్రశాంతంగా తల్లులను దర్శించుకోవాలన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మొక్కలపై దృష్టి సారిస్తారు. ఈ క్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. స్వచ్ఛ మేడారమే లక్ష్యంగా అధికారులను మిగతా 2లో..



# భక్తుల ఇబ్బందులు తొలగించడమే లక్ష్యం



మొదటి పేజీ తరువాయి..

ఎప్పటికప్పుడు పరుగులు పెట్టిస్తూ సిబ్బంది సమన్వయంతో ఉన్న తాధికారుల ఆదేశాల మేరకు పనులను వేగవంతం చేస్తున్నారు. మేడారం జాతరలో జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం 9 మండలాల ఎంపీడీవోలతో పాటు మండల పంచాయతీ అధికారులు, జిల్లాలోని 174 మంది పంచాయతీ కార్యదర్శులు, 24/7 పనిచే సేందుకు సిద్ధంగా ఉన్నారని, మేడారం జాతరలో బాధ్యతతో పాటు పాటు భక్తితో అధికారులు, సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారికి వెంకయ్య సూర్య ప్రతినిధికి తెలిపారు. మేడారం జాతరలో అందరి దృష్టి పారిశుధ్యం పైనే ఉంటుందని ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తులు అందరూ ఇబ్బందులు పడకుండా మేడారం జాతర విజయవంతానికి తాము కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా డిపిఓ తెలిపారు

# ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకుని రావాలి

మొదటి పేజీ తరువాయి..

జిల్లా డిపిఆర్వో కార్యాలయంలో జిల్లా డిపిఆర్వో శ్రీనివాస్ రావు సూర్య 2024 క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ బ్యూరో పురుషోత్తం, మహబూబాబాద్ జిల్లా స్టాఫర్ సత్తార్ పాషా, మండలాల రిపోర్టర్ లు నాగేంద్ర ప్రసాద్,రాంపెల్లి రమేష్, శ్రీశైలం,కృష్ణ, దీపక్ గౌడ్, జనార్దన్,తదితరులు ఉన్నారు.

## గ్రామాలకు స్పెషల్ ఆఫీసర్ల నియామకం...!

### 31 గ్రామాలకు గెజిటెడ్ అధికారులను నియమించిన ప్రభుత్వం

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): గ్రామాలకు ప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్లను నియమించింది. మండలంలోని 31 గ్రామాలకు గెజిటెడ్ అధికారులను వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య నియమించారు. 16 చింతల తండా, ధర్మ తండా, పుల్లయ్యబోడు తండా గ్రామాలకు ఐసిడిఎస్ ఎసిడిపిఓ విద్య, అమీనాబాద్, పత్తి నాయక్ తండ, తోపనగడ్డ తండా గ్రామాలకు ఇరిగేషన్ ఏఈ సురేష్, చెన్నారావుపేట, పాత ముగ్దుంపురం, జోజిపేట నారాయణ తండా గ్రామాలకు తహసిల్దార్ ఫణి కుమార్, గొల్లభామ తండా, జల్లి, సూర్యాపేట తండా గ్రామాలకు చెన్నారావుపేట పశువైద్యాధికారి మంజీలాల్, కోనాపురం, అక్కల్ చెడ, కాల్ నాయక్ తండ గ్రామాలకు ఉప్పరపల్లి పశువైద్యాధికారి రాధిక, లింగగిరి, కంది గడ్డ తండా, శంకరం తండా, బాపునగర్ గ్రామాలకు మిషన్ భగీరథ ఇంట్రా ఏఈ మంగ్యా నాయక్, చెరువుకొమ్ము తండా, బోడ మాణిక్యం తండా, ఎల్లయ్య గూడెం గ్రామాలకు మండల వ్యవసాయ అధికారి శశికాంత్, ఉప్పరపల్లి, జీడిగడ్డ తండా, లింగాపురం గ్రామాలకు ఎంపీడీవో భారతి, పాపయ్యపేట, అమృతండా, భోజేర్వు గ్రామాలకు మిషన్ భగీరథ డిఈ ప్రదీప్ కుమార్, తిమరాయిని పహాడ్, గొల్లపల్లి, ఖాదర్ పేట గ్రామాలకు మండల పంచాయతీ అధికారి శ్రీధర్ రాజులను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించారు. గ్రామాలలోని సర్పంచుల పదవీకాలం ఫిబ్రవరి 1వ తేదీతో ముగిసిపోయింది. దీంతో వారి స్థానాల్లో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య గ్రామాలకు స్పెషల్ ఆఫీసర్ల నియామకాన్ని చేపట్టారు.

# మేడారంలో ఎయిర్టెల్ టవర్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



## శాశ్వత ప్రతిపాదికన మూడు టవర్స్ ప్రారంభం

తాడ్వాయి ఫిబ్రవరి 2 మెజర్ న్యూస్ సూర్య: మహా జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం కోసం మేడారంలో శాశ్వత ప్రతిపాదికన ఏర్పాటు చేసిన మూడు ఎయిర్టెల్ టవర్స్ ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇండస్ టవర్స్ సీఈవో దిలీప్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మేడారం ప్రాంతంలో శాశ్వత ప్రతిపాదికన నిరంతరం ఎయిర్టెల్ సేవలు అందించడం కోసం మేడారం , ప్రాజెక్ట్ నగర్ , ఏలుబాక ప్రాంతాలలో మూడు టవర్స్ నిర్మించడం జరిగిందని నిరంతరం భక్తులకు ఎయిర్టెల్ తమ సేవలను అందించడానికి కృషి చేస్తుందని తెలిపారు. కంపెనీ సీఈవో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మేడారం ప్రాంతంలో శాశ్వత ప్రతిపాదికన మూడు ఎయిర్టెల్ టవర్స్ ప్రారంభించడం జరిగిందని వీటితో పాటు జాతర సమయంలో 12 తాత్కాలిక ఎయిర్టెల్ టవర్స్ ద్వారా భక్తులకు తమ సేవలను అందిస్తామని ఇప్పటికే ఐదు టవర్స్ ద్వారా సేవ అందించడం జరుగుతుందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ హరిత హోటల్ మరమ్మతు పనులను , ఊరటం నుంచి కాల్వపల్లి బైపాస్ రహదారి, కొంగల మడుగు నుంచి చింతల్ క్రాస్ రహదారి పనులను పరిశీలించారు. పనులన్నీ త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, పంచాయతీరాజ్ ఈఈ అజయ్ కుమార్, స్థానిక ఎమ్మార్వో రవీందర్ , ఏరియా మేనేజర్ రమేష్ బాబు,సుగుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమర్థవంతంగా విధులు నిర్వహించాలి

భూపాలపల్లి, సూర్య ప్రతినిధి ఫిబ్రవరి, 02 మేజర్ న్యూస్ :గ్రామ పంచాయతీలలో నూతనంగా నియమితులైన స్పెషల్ ఆఫీసర్ లు సమర్థవంతంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా అన్నారు.జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ కార్యాలయం నుండి శుక్రవారం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్ని మండలాల స్పెషల్ ఆఫీసర్ల తో, ఎంపీడీవోలు, తాసిల్దారులు గ్రామపంచాయతీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో సర్పంచుల పదవీకా లం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో ప్రతి గ్రామ పంచాయతీకి స్పెషల్ ఆఫీసర్లను నియమించడం జరిగిందని భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా 241 గ్రామపంచాయితీ లో స్పెషల్ ఆఫీసర్లు నేటి నుండి విధుల్లో చేరగా స్పెషల్ ఆఫీసర్లు గ్రామ పంచాయతీలలో చేయవలసిన పనుల పై అవగాహన కలిగి ఉండాలన్నారు. స్పెషల్ ఆఫీసర్ల విధి విధానాలను తెలిపే ప్రత్యేక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను ప్రతి స్పెషల్ ఆఫీసర్ కు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పంపించడం జరిగిందని. దానికి అనుగుణంగా ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో గల స్పెషల్ ఆఫీసర్లు గ్రామ పంచాయతీలోని ప్రతి రికార్డు, బడ్జెట్ శానిటేషన్ , జాబ్ కార్డులు ,పెన్షనర్స్ , మిషన్ భగీరథ, నరేగా లాంటి అనేక అంశాలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ సెక్రెటరీ, ఎం.పీ.ఓ., ఎంపీడీవో, మండల ప్రత్యేక అధికారులతో సమన్వయం తో ప్రతి 15 రోజులు లేదా నెల రోజులకు ఒకసారి గ్రామసభలు నిర్వహించి మార్చి నెల వరకు పూర్తి స్థాయిలో అన్ని గ్రామాలలో ఇంటి పన్నులు వసూలు చేయాలనీ కొన్ని గ్రామాలలో ప్రత్యేకంగా నిర్వహించే జాతరలకు,వారాంతపు సంతలకు పెండింగ్ లో ఉన్న టెండర్లను నిర్వహించి గ్రామపంచాయతీలకు ఆదాయాన్ని చేకూర్చాలన్నారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ కే. వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయితీ అధికారి ఆశా లత, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు గ్రామ కమిటీ ఎన్నిక

మహా ముత్తారం ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్ సూర్య: మహా ముత్తారం మండలంలోని స్తంభంపల్లి (పీకే) గ్రామంలో శుక్రవారం జాతీయ మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ జెల్లా ప్రభాకర్ ఆదేశాల మేరకు మహా ముత్తారం మండలం మాల మహానాడు అధ్యక్షులు బొబ్బిలి రాజు, ఉపాధ్యక్షులు మానేటి మహేందర్, ఆధ్వర్యంలో మాల మహానాడు గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది స్థలం పెల్లి (పీకే) గ్రామ శాఖ అధ్యక్షులుగా మానేటి సృజన్, ఉపాధ్యక్షులుగా మానేటి తేజ, ప్రధాన కార్యదర్శిగా మాస్కూరి సాగర్, సహాయ కార్యదర్శులుగా మేడిపల్లి వెంకటేష్, కోశాధికారిగా మాదారపు కిష్టయ్య, ప్రచార కార్యదర్శి మేడిపల్లి దుర్గయ్య, లను ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులు ముల్కల ఉపేందర్, మాదారపు ఉదయ్, మేడిపల్లి రాజు, మానేటి అశోక్, మానేటి రోహిత్, మేడిపల్లి వినయ్, మానేటి విజయ, చింతల మనోహర్, మానేటి సడవలి, మానేటి రాజులను ఏకాగ్రీవంగా ఎన్నుకున్నారు.



# గ్రామపంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్ల నియామకం

### పాలకుర్తి మండలానికి 13మంది ప్రత్యేక అధికారులు

### ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య

పాలకుర్తి, పిభ్రవరి 02(మేజర్ న్యూస్ సూర్య ): సర్పంచుల పదవీకాలం ముగియడంతో పాలకుర్తి మండలానికి 13మంది ప్రత్యేక అధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య ఉత్తర్వులు జారీ చేశారు.మండలంలో 36 గ్రామపంచాయతీలకు గాను పాలన సౌలభ్యం కోసం 13 క్లస్టర్లుగా గుర్తించి 13 మంది ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలోని 36 గ్రామాలకు ప్రత్యేక అధికారులుగా..... అయ్యంగారిపల్లి, పాలకుర్తిలకు జిల్లా మహిళా శిశు, సంక్షేమ అధికారి జయంతి, బిక్యా నాయక్ పెద్ద తండా, మల్లంపల్లి, హట్య తండాలకు ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ నాగుల ప్రశాంతి, బొమ్మెర, రాఘవపురం, కష్టాపురం తండాలకు ఆర్అండ్ బి డిఈ జీవన్ కుమార్, చీమలబావి తండా విస్నూర్, మైలారం గ్రామాలకు ఐసిడివన్ ఏఈ శిధర్, చెన్నూరు, మంచుప్పుల, గుడికుంట తండాలకు ఐసిడివన్ డిఈ జి గోపాల్, దర్దేపల్లి, టీఎస్ కే తండా, పెద్ద తండాకెకు తహసిల్దార్ తీరందాస్ వెంకటేశం, దుబ్బ తండా ఎస్పీ, తొర్రూరు, శాతాపురం గ్రామాలకు ఆర్ డబ్ల్యూఎస్ డీఈ సంధ్య, ఈరవెన్ను, కోతులబాద్, నర్సింగాపురం తండాలకు



వ్యవసాయ శాఖ ఏడి అజ్మీర పరశురాం నాయక్, గూడూరు, గోపాలపురం, తిరుమలగిరి గ్రామాలకు ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్, హరిజన కాలనీ, లక్ష్మీనారాయణ పురం, తీగారం గ్రామాలకు పంచాయతీరాజ్ శాఖ ఏఈ శ్రీనివాసులు, పెద్ద తండా బి, కొండాపురం గ్రామాలకు నీటిపారుదల శాఖ ఏఈ సమంత్, సిరిసన్న గూడెం, వల్మిడి, ముత్తారం గ్రామాలకు ఎంపీఓ రవికుమార్, వావిలాల, నారబోయినగూడెం గ్రామాలకు పంచాయతీరాజ్ శాఖ డీఈ పి రామలింగ చారిలను నియమిస్తూ కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య ఉత్తర్వులు జారీ చేశారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ముగ్గురు వాహనదారులకు జైలు

వరంగల్ లీగల్ ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్ (సూర్య): మద్యం సేవించి వాహనం నడిపిన వల్లూరి అశోక్,బోగి సదానందం,కొత్తపల్లి రమేష్ లకు రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ ఇక్కడి ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి కే. విద్యాసాగర్ రావు శుక్రవారం తీర్పు వెలువరించారు. అనంతరం సదరు వ్యక్తులను పోలీసులు మహబూబాబాద్ సబ్ జైలుకు తరలించారు. కాజీపేట ట్రాఫిక్ సిఐ కే.సుజాత ఆధ్వర్యంలోని ట్రాఫిక్ పోలీసులు కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో బుధ,గురు వారాల్లో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ క్రమంలో పైన పేర్కొన్న వాహనదారులు మద్యం సేవించి వాహనం నడుపుతూ ట్రాఫిక్ పోలీసులకు దొరికిపోయారు.శ్వాస పరీక్షలో మోతాదుకు మించి మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లుగా నిర్ధారణ అనంతరం, కేసు నమోదు చేసిన పోలీసులు సదరు వ్యక్తులను శుక్రవారం కోర్టులో న్యాయమూర్తి ముందు హాజరు పరిచారు.అలాగే మోటారు వాహన చట్టం నియమ,నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడుపుతున్న మరో 16 మంది వాహనదారులకు న్యాయమూర్తి 26,700/- రూపాయల జరిమానా విధించారు.కాజీపేట ట్రాఫిక్ కోర్టు కానిస్టేబుల్ బి.కుమార్ సదరు వ్యక్తులను కోర్టులో న్యాయమూర్తి ముందు హాజరు పరిచారు.

## గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయలి

### ఇంటింటికి సంతకాల సేకరణ చేసిన కార్మిక సంఘాల నాయకులు




మహా ముత్తారం ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్ సూర్య: కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఇంటింటికి వెళ్లి లక్షలాది కుటుంబాలు అని శ్రామికుల్లో ప్రచారం చేయాలని 2024 ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బందు నిర్వహించాలని జాయింట్ ప్లాట్ ఫారం ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఉద్యోగ సంఘాలు అఖిల భారత దేశంలో సంయుక్త కిషోర్ మోర్చా అఖిల భారత స్థాయిలో నిర్ణయించాయి తెలంగాణ రాష్ట్రంలో జరిగే కార్మికుల సమ్మె గ్రామీణ బంధును జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విజయవంతం చేయాలని ప్రజాసంఘాలు సిఐటియు తెలంగాణ రైతు సంఘం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ జిఎంపిఎస్ ఐద్వా ఇచ్చిన పిలుపులో భాగంగా తెలంగాణ రైతు సంఘం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మహా ముత్తారం మండల లోని కోనంపేటలో కరపత్రాలు పంచుతూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇంటింటికి సంతకాల సేకరణ చేశారు., అనంతరం వారు మాట్లాడుతూ నిత్యవసర సరుకుల ధరలు పెంచుతూ ప్రజలను మోసం చేసిందని రైతులు పండించిన పంటకు మినిమం సపోర్ట్ ప్రైస్ ఇస్తామని ఇవ్వకుండా మోసం చేసిందని అన్నారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలం చిన్న రాజేందర్ జిల్లా కమిటీ సభ్యులు చిడం వెంకటేష్, తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాధారపు మల్లయ్య ,చిడం. జగన్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో వైద్య శిబిరం



మహాదేవపూర్. ఫిబ్రవరి 2మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భూపాలపల్లి జిల్లా ఆర్ బి ఎస్ కే వైద్య అధికారులు డా‘రవి, డా‘ దీప్తి ల ఆధ్వర్యంలో శుక్రవారం నాడు అనీమియా ముక్త్ భారత్ ఆరోగ్య వైద్యశిభిరం నిర్వించారు.ఇందులో భాగంగా విద్యార్థిని, విద్యార్థులకు అనీమియా వైద్య పరీక్షలు చేసి హిమోగ్లోబిన్ శాతం తక్కువ ఉన్న విద్యార్థిని, విద్యార్థులకు వైద్య పరీక్షలఅనంతరం మందులు పంపిణీ చేశారు, ఆరోగ్యం పై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ నాలి నర్సయ్య,ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రం అధికారి డి.రమేష్ అధ్యాపకులు సరిత సదాశివ్, సదానందం,సంధ్య, నాగలక్ష్మి, శైలజ, పోచయ్య, పిన్నయ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గన్నారు.

## గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం



పర్వతగిరి ఫిబ్రవరి 02(మేజర్ న్యూస్ సూర్య) : పర్వతగిరి మండలంలో అన్నారం షరీఫ్ యాకుబ్ శవాలి బాబా దర్గా చెరువులో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది.ప్రతి శుక్రవారం అన్నారం షరీఫ్ దర్గాను అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. కానీ బాబా దర్గా తుములో ఒక్క ముస్లిం మహిళ మృతదేహం లభ్యం కావడంతో అక్కడకు మొక్కులు చెల్లించడానికి వచ్చిన భక్తులు పలు విధాలుగా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అమీనాబాద్ మోడల్ స్కూల్లో అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలి

### మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని అమీనాబాద్ మోడల్ స్కూల్ లో అడ్మిషన్ల కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ ప్రసన్నలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. 6వ తరగతిలో 100 సీట్లకు, 7, 8, 9, 10 తరగతులలో మిగిలిన సీట్లకు ఆన్ లైన్ సెంటర్ లేదా మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 22వ తేదీ వరకు మోడల్ స్కూల్ సైట్ లో ఆధార్ కార్డు, ఫోటో, స్టడీ సర్టిఫికెట్ తో దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.



## యువత ‘మత్తు’ వీడాలి

### మారకద్రవ్యాల నిర్మూలనకు ప్రజలు సహకరించాలి

### దేవరుప్పుల ఎస్సై శ్రవణ్ కుమార్



దేవరుప్పుల ఫిబ్రవరి 02 (మేజర్ న్యూస్ సూర్య): మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజలు సహకరించాలని దేవరుప్పుల ఎస్సై శ్రవణ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని ప్రధాన చౌరస్తా ప్రాంగణంలో గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారని ముందుగానే పసిగట్టి నిర్మూలిస్తే బాగుంటుందని తెలిపారు. గంజాయి, గుట్కా వంటి మత్తు పదార్థాలు దిగుమతి చేసుకునే వారిపై నిఘాపెట్టి, సమాచారం ఇస్తే చర్యలు తీసుకుంటామన్నారు. యువత మత్తుకు అలవాటు పడకుండా తల్లిదండ్రులతోపాటు గ్రామాల్లో పెద్దలు ప్రజా ప్రతినిధులు తమ బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. మత్తు పదార్థాల నిర్మూలనకు అందరి కృషి అవసరమని గంజాయి అమ్మకం, అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మత్తుకు బానిసగా మారిన యువతను టార్గెట్ చేసుకున్న గంజాయి మాఫియా చివరకు వారినే ఏజెంట్లుగా మార్చి చాప కింద నీరులా తన సామ్రాజ్యాన్ని విస్తరింప చేసుకుంటున్నారచేసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సదానందం, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, పోలీస్ కానిస్టేబుల్ లు మసూద్, భాస్కర్, గ్రామ ప్రజలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## ఐలోని మల్లన్న ఆలయంలో భక్తులకు సౌకర్యాలు కల్పించాలి చింత సామ్యూల్



అయినవోలు మేజర్ న్యూస్ సూర్య ఫిబ్రవరి (2 ): హన్మకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలోని అతి పురాతనమైన శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయం ఐలోని మల్లనగా భక్తులకు దర్శనమిస్తున్న మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తులకు ఎలాంటి సదుపాయాలు లేవని బిఎస్పి పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షులు చింత సామ్యూల్ ఆవేదన వ్యక్తం చేశారు, ఆదివారం బుధవారం రోజులలో భక్తుల రద్దీ ఎక్కువ ఉండడంతో సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నారని వారాంతపు రోజులు కావడంతో మేడారం జాతర ఉన్న సందర్భంలో భక్తులు ముందుగా వచ్చి మల్లికార్జున స్వామిని దర్శించుకునే ఆనవాయితీ ఉన్న తరుణంలో వచ్చే భక్తులకు ఎలాంటి సదుపాయాలు లేవు వాటర్ ఎక్కడ పడితే అక్కడ చెత్తాచెదారాలు గుడి ఆవరణంలో శుభ్రత ఇలా చాలానే ఉన్నాయన్నారు ట్రాఫిక్ ఆంక్షలు అధికార పార్టీ వాళ్లకు ఎలాంటి ఆంక్షలు లేకుండా ఆలయంలోకి వెళ్తున్నారు సామాన్య భక్తులకు సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు అధికార పార్టీ అండతోనే ఇదంతా చేస్తున్నారని ఇలాగే ఉంటే భక్తులతో ఆలయం వద్ద ధర్నా చేస్తానని హెచ్చరించారు, ఇప్పటికైనా ఆలయ కళ్ళు తెరిచి వచ్చే భక్తుల కోసం అన్ని రకాల సదుపాయాలు ఏర్పాట్లు చేయాలని మల్లికార్జున స్వామి ఆలయ ఈవో హెచ్చరించడం జరిగింది , ఒంటిది పొగడపోతు భక్తులకు అసౌకర్యాలు కల్పిస్తూ ఉంటే చూస్తూ ఉండలేమని అన్నారు, లేనిపక్షంలో భక్తులతో ధర్నాకు దిగడం జరుగుతుందని హెచ్చరించడం జరిగింది.

# 'రెడ్డమ్మ' చేయూతనివ్వండి..!

**ఎమ్మెల్యే 'యశస్విని' జర పేదోన్ని ఆదుకోండి..!**

**దాతల సహాయం కోసం యువకుడి ఎదురు చూపులు..!**

**దీనాస్థితిలో నిరుపేద కుటుంబం**

**కాలుకు ఇన్ఫెక్షన్స్ సోకడంతో నరకయాతన**

**వైద్య ఖర్చులు భరించలేక బిక్కు బిక్కుమంటున్న కుటుంబం**

**మనసున్న దాతలు ఆదుకోవాలని కుటుంబ సభ్యుల వేడుకోలు**



పాలకుర్తి, పిభ్రవరి 02 (మేజర్ న్యూస్ సూర్య): రెక్కాడితే గాని డొక్కాడని ఆ నిరుపేద కుటుంబానికి పెద్ద దిక్కైన యువకుడికి వచ్చిన వ్యాధితో బాధపడుతూ ఆర్థిక స్థితిగతులు లేక పోవడంతో తనను కాపాడేందుకు దాతలు ముందుకు రావాలని ప్రాణాలతో కొట్టుమిట్టాడుతూ నరకయాతన అనుభవిస్తున్న ఓ యువకుడు ధీనగాథ...! వివరాల్లోకి వెళితే పాలకుర్తి మండలంలోని మల్లంపల్లి గ్రామం గౌడ కులానికి చెందిన చెందిన 33 ఏండ్ల యువకుడు రంగు రాజుది అత్యంత నిరుపేద కుటుంబం. వారికి రోజు కూలీ పనులకు వెళితే తప్ప పూట గడవడం కష్టంగా ఉండే ధీనమైన పరిస్థితి..! అటువంటి కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న రాజు కాలుకు సెల్యులైటిస్ అనే వ్యాధి సోకడంతో సంవత్సరం కాలంగా సరైన వైద్యం చేయించుకోలేని గడ్డు పరిస్థితి. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఉన్న స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి చుట్టూ తిరిగిన సరైన సదుపాయాలు వైద్యులు లేక గాయం నయం కాలేదు. ఇప్పుడు



అది ముదిరి ప్రాణాలకే ప్రమాదం అని డాక్టర్లు చెప్పడంతో ఆ కుటుంబం ఆర్థికంగా లేక ఏమి చేయాలో తెలియక క్కు తోచని స్థితిలో బిక్కు బిక్కు మంటూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కాలం వెళ్ళ దీస్తున్నారు. సుమారుగా వైద్య ఖర్చులకు రూ. 1 లక్షకు పైగా ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పడంతో కుటుంబం ఏం చేయాలో అర్థం కాని పరిస్థితిలో దాతల అపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నారు. విలాసవంతమైన జీవితాన్ని కోట్ల రూపాయల వ్యాపారాలను పక్కన పెట్టి ప్రజా సేవ చేయాలనే సంకల్పంతో ఉన్న ప్రవాస భారతీయురాలు పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్పందించి తనకు వైద్యం అందించేలా చొరవ తీసుకోవాలని రాజు వారి కుటుంబ సభ్యులు ఆశతో ఎదురు చూస్తున్నారు. అదే విధంగా ఎవరైనా మనసున్న దాతలు స్పందించి ఆదుకుని కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న రాజు ప్రాణాలను కాపాడాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్పందించి రాజు కుటుంబాన్ని ఆదుకుంటుందా..లేక దాతలు ముందుకు వచ్చి వైద్యం చేయిస్తారా వేచి చూడాల్సిందే...!

## కోట గుళ్ళు గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ



గణపురం, ఫిబ్రవరి 02 మేజర్ న్యూస్ సూర్య:కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు శుక్రవారం గణపురం మండల కేంద్రానికి చెందిన మూల స్వప్న, రఘు గౌడ్ దంపతులు వారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా దానా బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయానికి దాన బస్తాలను అందజేసిన స్వప్న, రఘు గౌడ్ దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతుంది.

## పెద్దపల్లి పార్లమెంటు టికెట్ గోమాస సచిన్ (ప్రేమానందం)కి ఇవ్వాలి



మహా ముత్తారం ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ మలిదశ ఉద్యమంలో తమ వంతు పాత్ర పోషించి ఉమ్మడి ఆదిలాబాద్ కరీంనగర్ వరంగల్ జిల్లాల పరిధిలో యూనివర్సిటీ విద్యార్థుల ను, యువకుల ను, ఏకం చేసి రాష్ట్ర సాధనలో తన వంతు పాత్ర పోషించిన యువ నాయకుడు విద్యావేత్త సామాజిక ఉద్యమ కారుడు విద్యావేత్త అయినా గోమాస సచిన్,(ప్రేమానందం )కు పెద్దపల్లి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ నుండి టిక్కెట్ ఇవ్వాలని గోమాస సచిన్, గతంలో పెద్దపల్లి పార్లమెంటు అభివృద్ధి గురించి సూచించిన నూతన ఆలోచనల విధానంతోపాటు కరోనా సమయములో ప్రజలకు అనేక సేవలందించిన గోమాస సచిన్కు టికెట్ ఇవ్వాలని మహా ముత్తారం మండల నేతకాని యూత్ అధ్యక్షుడు గోగు రవీందర్, ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.

## రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



కేసముద్రం, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 11,12వ, తేదీలలో ఖమ్మం లో నిర్వహించ తలపెట్టిన రాష్ట్ర ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహా సభల పోస్టర్ ను కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ స్టేషన్ హైస్కూల్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షులు చీకటి వెంకట్రామనర్సయ్య మాట్లాడుతూ... 'అంతరాలు లేని విద్య , ప్రజల హక్కు - ప్రజల బాధ్యత అజెండా తో జరిగే ఈ మహాసభలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని, రెండు రోజులు వివిధ విద్యా సదస్సులు జరుగుతున్నందున ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో హాజరై మహాసభల ను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ తండా సదానందం ,హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బి.రాజు,మండల భాధ్యులు ఎన్. నర్సింహారాజు,ఎం. సదయ్య, ఏ.సురేష్ , వి.నర్సయ్య ,జి. మోహన కృష్ణ, నర్సింహ రెడ్డి తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సదరన్ క్యాంప్ స్లాట్ బుకింగ్‌లో అక్రమాలు అరికట్టాలి...!

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్**



మహాదేవపూర్. ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ సూర్య: సదరం క్యాంపు స్లాట్ బుకింగ్ లో నిర్వహణలో అనేక అక్రమాలు జరుగుతున్నాయని బి సి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్ ఆరోపించారు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సదరం క్యాంప్ నిర్వహణకు గురువారం సాయంత్రం జిల్లా పౌర సంబంధాల అధికారి ద్వారా పత్రికలకు ప్రకటనల ద్వారా ప్రెస్ నోట్ ని విడుదల చేయగా ఇదే అదనుగా దళారులు రంగ ప్రవేశం చేసి అధికారులతో కుమ్మకై రాత్రికి రాత్రే అనర్హులతో బేర సారాలు కొనసాగించి స్లాట్స్ బుక్ చేసుకున్నారని ఆయన ఆరోపించారు,ప్రకటన వెలుబడిన తెల్లవారేసరికి అర్హులైన వికలాంగులు ఉదయం స్లాట్స్ బుక్ చేసుకొనుటకు మీసేవ కేంద్రాలకు వెళ్ళనా అప్పటికే మీసేవ కేంద్రాల్లో అన్ని స్లాట్స్ బుకింగ్ అయ్యాయని మీసేవ నిర్వాహకులు చెప్పడంతో వికలాంగులు తీవ్ర నిరాశకు లోనయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, శారీరక చెవిటి మరియు మూగ కంటి చూపు మానసిక అంగవైకల్యం కలిగిన వికలాంగుల కోసం ప్రతి కేటగిరిలో కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికి 25 రెన్యువల్ చేసుకునే వారికి కేవలం 25 మందికి మాత్రమే అవకాశం కల్పించడంతో స్లాట్స్ బుక్ అయిపోవడంతో అంగవైకల్యం కలిగిన వికలాంగులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన అన్నారు, దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సదరం క్యాంపులో జిల్లా కేంద్రంలో కాకుండా మండలాల వారీగా క్యాంపులు నిర్వహించడంతోపాటు స్లాట్ ల బుకింగ్ సంఖ్యను పెంచాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంత కానీ శ్రీనివాస్ డిమాండ్ చేశారు,

## మండలంలో కొలువుదీరిన గెజిటెడ్ గ్రామపంచాయతీ స్పెషల్ అధికారులు

**పిడిసిల్ల గ్రామ స్పెషల్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో కృష్ణవేణి శాలువాతో ఘనంగా సత్కరిస్తున్న సర్పంచ్ నైనకంటి ప్రభాకర్ రెడ్డి**



మొగుళ్ళపల్లి ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్ సూర్య: సర్పంచుల పదవీకాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు స్పెషల్ అధికారులను నియమించింది. ఇందులో భాగంగానే మండలంలోని 25 గ్రామపంచాయతీలకు గెజిటెడ్ అధికారులను ప్రత్యేక స్పెషల్ అధికారులుగా నియమించడంతో శుక్రవారం వారు గ్రామపంచాయతీ పాలన పగ్గాలు చేపట్టారు. ఆకినపల్లి, ఇప్పలపల్లి గ్రామాలకు స్పెషల్ అధికారిగా ఎం భాస్కర్, వేములపల్లి, బంగ్లాపల్లి గ్రామాలకు స్పెషల్ అధికారిగా పి సురేందర్ రెడ్డి, గుడిపహాడ్, కాసులపాడు గ్రామాలకు స్పెషల్ అధికారిగా వి దివ్య, గుండ్లకర్తి, మొట్లపల్లి గ్రామాలకు ఎల్ కుమారస్వామి, ఇస్సిపేట, చింతలపల్లి గ్రామాలకు స్పెషల్ అధికారిగా పి వీరస్వామి, పోతుగల్లు, కోర్కిశాల గ్రామాలకు స్పెషల్ అధికారిగా ఏ ఆమ్రపాలి, మేదరమెట్ల, అంకుషాపురం గ్రామాలకు శ్రీరామ్ నాయక్, మొగుళ్లపల్లి స్పెషల్ అధికారిగా సునీత, ముల్కలపల్లి గణేష్ పల్లి గ్రామాల స్పెషల్ అధికారిగా వెంకటేశ్వర్లు, నర్సింగాపూర్, మెట్టుపల్లి గ్రామాలకు స్పెషల్ అధికారిగా సిహెచ్ వెంకటస్వామి, పెద్ద కోమటిపల్లి, పర్లపల్లి గ్రామాలకు స్పెషల్ అధికారిగా ఎం వేణుగోపాల్, పిడిసిల్ల, ఎల్లారెడ్డిపల్లి గ్రామాలకు స్పెషల్ అధికారిగా వి కృష్ణవేణి, రంగాపురం, పాత ఇసిపేట గ్రామాలకు స్పెషల్ అధికారిగా జే సునీతలను జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా నియమించారు. ఈ సందర్భంగా పిడిసిల్ల గ్రామ స్పెషల్ అధికారిగా నియమించబడి, శుక్రవారం గ్రామపంచాయతీని సందర్శించిన ఎంపీడీవో వి కృష్ణవేణిని స్థానిక సర్పంచ్ నైనకంటి ప్రభాకర్ రెడ్డి ఘనంగా శాలువాతో సత్కరించారు.

# విద్యార్థులు తమ లక్ష్యసాధన కోసం శ్రమించాలి



## విశ్రాంత ఎంఈఓ నల్ల లింగయ్య

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేత

కేసముద్రం, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులు తమ లక్ష్యాన్ని చేరుకోవడానికి శ్రమించాలని,శ్రద్ధ ,సంకల్పంతో విద్యను అభ్యసించి పదవ తరగతిలో 10/10 జీపీఏ సాధించాలని విశ్రాంత హెచ్‌ఎం,మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ నల్ల లింగయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని పెనుగొండ జడ్పీ హైస్కూల్ నందు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం కాలేరు యాదగిరి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి లింగయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ...విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించే విషయాలను శ్రద్దగా విని ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు.పెనుగొండ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థుల యొక్క సర్వతోముఖాభివృద్ధికి విశేష కృషి జరుపుతు న్నారని అభినందించారు. ఈ సందర్భంగా మార్చి నెలలో పబ్లిక్ పరీక్షలు రాయబోయే పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు.

### ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం...

పెనుగొండ జడ్పీ హైస్కూల్ నందు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు తోటి విద్యార్థులకు పాఠములు బోధించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిగా శ్రావణి, ఎంఈఓ గా అమీర్ ,హెడ్మాస్టర్ గా ప్రసన్న ఉపాధ్యాయులుగా సన, చరణ్,శ్రీవాణి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కాలేరు యాదగిరి మాట్లాడుతూ.. స్వయం పరిపాలన దినోత్సవం వల్ల విద్యార్థులలో నిగూఢంగా ఉన్న సృజనాత్మకతను వెలికి తీయవచ్చునని, విద్యార్థులకు సమాజం లోని వివిధ వృత్తుల పట్ల గౌరవాన్ని పెంపొందించుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అంజయ్య, హుస్సేన్ గుర్నాథరావు, భాస్కర్, సత్యం, శ్రీనివాసరావు, బీముడు, కిషన్, శ్రీనివాస్, సుమతి, యాకమ్మ, , గ్రామస్తులు యం.ఉపెందర్ రెడ్డి, యన్.వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

కేసముద్రం, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ (సూర్య):67వ,స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ అధ్వర్యంలో జనవరి 28 నుండి 30 వరకు తొర్రూరు జడ్పీ హైస్కూల్లో జరిగిన రాష్ట్ర స్థాయి గత్క( సిక్కుల మార్షల్ ఆర్ట్స్) పోటీలలో మండలంలోని తాళ్లపూస పల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థులు జి.సాహితీ (17) ఇయర్స్ విభాగంలో, కె. డేవిడ్ రాజ్ (19) ఇయర్స్ విభాగంలో అత్యంత ప్రతిభ కనపరచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం.కోట కనకయ్య శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం కోట కనకయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు జాతీయస్థాయిలో రాణించి పాఠశాలకు, తల్లిదండ్రులకు చక్కని పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాల పీఈటి ఎండీ. నసీరుద్దీన్ మాట్లాడుతూ.. ఈ క్రీడాకారులు ఛత్తీస్ ఘడ్ లోని దుర్గ్ లో ఫిబ్రవరి 2 నుండి 8 వరకు జరుగనున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడానికి వెళ్తున్నారని తెలిపారు.వీరి ఎంపిక పట్ల ఎంపీపీ వోలం చంద్రమోహన్, జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి,రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు రావుల రవిచందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రావుల నవీన్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందంతో పాటు సుధాకర్,నరేటి కొమురయ్య, డీలర్ గొర్రె వెంకన్న,మాజీ సర్పంచ్ దాసు,వల్లాల రాజేందర్, వల్లాల శ్రావణ్ హర్షం వ్యక్తం చేశారు.

## పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి విరాళం అందచేసిన కూడా మాజి డైరెక్టర్ బిల్లా యాదగిరి



వేలేరు ఫిబ్రవరి 02 సూర్య న్యూస్.వేలేరు మండల కేంద్రం లో ముదిరాజ్ సంఘూ ఆధ్వర్యంలో పెద్దమ్మతల్లి దేవాలయం నిర్మాణానికి కూడా మాజీ డైరెక్టర్ బిల్లా యాదగిరి భారీ విరాళాన్ని 1,00,116 అట్టి రూపాయలను ఆలయ కమిటీ కి అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ సభ్యులు ముదిరాజ్ సంఘం కుల పెద్ద పెద్దలు యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

## 4న మండల పరిషత్ నూతన భవనం ప్రారంభోత్సవం

మహాదేవపూర్. ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండల ప్రజా పరిషత్ నూతన భవనం ను 4తేదీ నాడు తెలంగాణా ఐటి పరిశ్రమ ల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించనున్నట్లు ఎంపీపీ రాణీభాయి ఎంపీడీఓ రవీంద్రనాథ్ లు తెలిపారు, మండల కేంద్రంలోని ప్రభుత్వ సముదాయల ప్రాంగణంలో నూతన మండల పరిషత్ కార్యాలయం కొరకు అప్పటి ప్రభుత్వం ఒక కోటి రూపాయల నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించారు ,నిదులుసరిపోకపోవడంతో మండల సాధారణ నిధులనుండి 20లక్షల నిధులు మంజూరు చేసి మండల పరిషత్ కార్యాలయం పనులు పూర్తి చేశారు,



నూతన మండల పరిషత్ కార్యాలయ ప్రారంభోత్సవానికి మండల అధికారులు రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొనాలని వారు తెలిపారు,

# వీర్ గాథా విజేత కీర్తి ప్రసన్నను ఘనంగా సన్మానించిన డిఈఓ వాసంతి

### ఉప్పరపల్లి ఖ్యాతిని ఢిల్లీకి తీసుకెళ్లిన కీర్తి ప్రసన్నను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలి

### జిల్లా విద్యాశాఖ అధికారిని వాసంతి

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వీర్ గాథా సూపర్ 100 విజేత కాసాని కీర్తి ప్రసన్న, గైడ్ టీచర్ కె. మాధవిలను జిల్లా విద్యాశాఖాధికారిని వాసంతి ఘనంగా సన్మానించారు. ఉప్పరపల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జయ అధ్యక్షతన జరిగిన సన్మాన అభినందన కార్యక్రమంలో డిఈఓ వాసంతి పాల్గొని మాట్లాడారు. మారుమూల ప్రాంతమైన ఉప్పరపల్లి ఖ్యాతిని ఢిల్లీ దాకా తీసుకెళ్లి, విద్యార్థులకు కీర్తి ప్రసన్న స్ఫూర్తిగా నిలిచిందని ప్రశంసించారు. కోటి 37 లక్షల మంది విద్యార్థుల నుండి సూపర్ 100 విజేతగా నిలవడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదన్నారు. ఆత్మవిశ్వాసంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించాలని తగిన విధంగా ప్రోత్సాహాన్ని అందిస్తామని తెలిపారు. ఎంఈఓ రత్నమాల మాట్లాడుతూ కేంద్ర రక్షణ, విద్యా మంత్రుల చేత సన్మానం పొంది రిపబ్లిక్ డే పరేడ్ లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థి తన ప్రతిభతో పాల్గొనడం అందుకు గైడ్ టీచర్ మాధవి చొరవ చూపడం ప్రశంసనీయమన్నారు.జి సి డి ఓ ఫ్లోరెన్స్ మాట్లాడుతూ బాలికలు కీర్తి ప్రసన్నను ఆదర్శంగా తీసుకొని అన్ని రంగాలలో ముందంజ వేయాలని బాలిక విద్య బలోపేతానికి తల్లితండ్రులు కూడా సహకరించాలని కోరారు.జిల్లా వీర్ గాథా కోఆర్డినేటర్, జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వీర్ గాథా 3.0 కార్యక్రమంలో ఉప్పరపల్లి విద్యార్థి ఒకరిగా నిలవడం జిల్లాకే గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారి వాడపల్లి సుధీర్ బాబు, జిల్లా పరీక్షల బోర్డు కార్యదర్శి కృష్ణమూర్తి, మండల విద్యాశాఖ నోడల్ అధికారి సరళ, స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పాపమ్మ, గెజిటెడ్ హెడ్మాస్టర్లు సలీం ,రవీందర్ ,ప్రభాకర్ రావు, జన్నపురెడ్డి ఉమారాణి,ఎం ఆర్ సి సిబ్బంది స్వప్న, అశోక్ ,సంపత్, స్వామి ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సునీత, శశిధర్, కె .సంతోష్ కుమార్, వి మమత, ఉదయ్ కుమార్, జి సుందర్ ,సిహెచ్ మాధవి,కె.మాధవి, మురళి మోహన్ రావు, కృష్ణ, పిఈటి రవీందర్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర, జూనియర్ అసిస్టెంట్ జాహేద్, రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్లు లక్ష్మారెడ్డి, మల్లారెడ్డి, గ్రామ పెద్దలు కాసాని రమేష్, కాసాని బాబు, కీర్తి ప్రసన్న తల్లిదండ్రులు అరుణ, రాజు, పిఎస్ ఉప్పరపల్లి ఉపాధ్యాయులు రమేష్ ,సంధ్యారాణి, వేద ప్రకాష్, సీనియర్ ఉపాధ్యాయులు వేణుబాబు, పూర్వ ఉపాధ్యాయులు రమణారావు,



రవికుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు. అభినందన సన్మాన కార్యక్రమానికి సమన్వయకర్తగా వరంగల్ జిల్లా వీర్ గాథా రిసోర్స్ పర్సన్ పిన్నింటి బాలాజీ రావు వ్యవహరించారు.

## సర్పంచ్‌ల స్థానంలో ప్రత్యేక అధికారుల నియమాకం

### జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య



దేవరుప్పుల ఫిబ్రవరి 02 (మేజర్ న్యూస్ సూర్య): రాష్ట్రంలో సర్పంచ్ ల పదవీకాలం ముగిసింది ఈమేరకు స్పెషల్ ఆఫీసర్ల నియామకం కోసం ప్రభుత్వం జీవో విడుదల చేయగానే జిల్లా ఉన్నతాధికారులు మండలంలో వివిధ గ్రామాలకు గెజిటెడ్ అధికారులను ప్రత్యేక అధికారులను నియమించి బాధ్యతలను అప్పగించడం జరిగిందని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య తెలిపారు. దేవరుప్పుల మండలంలోని 30 గ్రామాలకు గాను వివిధ శాఖల గెజిటెడ్ అధికారులను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించినట్లు తెలిపి వారి వివరాలను ప్రకటించడం జరిగింది. వివరాలు: చిన్నమడూరు, బంజారా, అప్పిరెడ్డిపల్లి గ్రామాలకు ఇరిగేషన్ ఏఈ విద్యాసాగర్, మాదాపురం, లాకావత్ తండా-టీ, దుబ్బతండ గ్రామాలకు పంచాయతీరాజ్ శాఖ ఏఈ శ్రీనివాసులు, కడవెండి, సీతారాంపురం, నల్లకుంట తండా గ్రామాలకు నాయబ్ తహసీల్దార్ నవీన్ కుమార్, కామరెడ్డిగూడెం, గొల్లపల్లి, మన్ పహాడ్ గ్రామాలకు ఎంపీడీవో ఉమామహేశ్వర్, పెద్దమడూర్, కోలుకోండ, రామచంద్రాపురం, పడమటి తండా గ్రామాలకు ఎంపీవో సురేష్ కుమార్, ధర్మపురం లక్ష్మణ్ తండా సీత్యా తండా గ్రామాలకు తహసీల్దార్ హుస్సేన్, సింగరాజుపల్లి, నీర్మాల, రామరాజుపల్లి, ధరావత్ తండా గ్రామాలకు వెటర్నరీ శాఖ వి ఎస్ ఏ సింధు ప్రియ, దేవునిగుట్ట తండా, ధర్మగడ్డ తండా, చిప్పరాళ్లబండ తండ గ్రామాలకు మిషన్ భగీరథ ఈఈ శ్రీనివాస్, లాకవత్ తండా, చౌడూర్ గ్రామాలకు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కుమారస్వామి, పొట్టిగుట్ట తండా, రాంబోజి గూడెం, పడమటి తండా-డీ గ్రామాలకు హ్యాండ్లూమ్స్, టెక్స్ టైల్స్ ఏడి చౌదేశ్వరి లను సర్పంచుల స్థానంలో నియమించి బాధ్యతలు అప్పగించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## 4న మండల సర్వ సభ్య సమావేశం

మహాదేవపూర్. ఫిబ్రవరి 2. మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండల సాధారణ సర్వ సభ్య సమావేశం 4తేదీ ఆదివారం నాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 11గంటలకు నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవీంద్రనాథ్ తెలిపారు,మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ రాణిబాయి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు, ఈ సర్వ సభ్య సమావేశానికి పలు శాఖల అధికారులు సహా కాలంలో హాజరు కావాలని కోరారు,

# ఘనంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆవిర్భావ దినోత్సవం




ఏటూరునాగారం, ఫిబ్రవరి 02 ( మేజర్ న్యూస్ సూర్య ): మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు. తెలుపుకుంటు శుక్రవారం, మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. 2005 ఫిబ్రవరి 2 బండ్లకుంట అనే గ్రామంలో, ప్రారంభమైన 100 రోజుల పనిని, పేద ప్రజల కోసం పార్లమెంటులో అప్పటి దేశ ప్రధాని మన్మోహన్ సింగ్, చట్టాన్ని తీసుకురావడమైనది 19వ సంవత్సరము ప్రారంభమైన సందర్భంగా, ఉపాధి హామీ లో పనిచేస్తున్న కూలీలందరూ, ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి సంబంధించి మండల కేంద్రంలో ఆకుల వారి ఘనపురం, ఎర్రకుంట చెరువు వద్ద ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో ఏపీవో చరణ్ రాజు హాజరై మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం వలన అనేకమంది పేద ప్రజలకు లబ్ధి చేకూరుతుందని, తెలియజేశారు అదేవిధంగా వ్యక్తిగత పనులకు సంబంధించి సామాజిక పనులకు, సంబంధించి వ్యవసాయ అనుసంధానం, పనులకు సంబంధించి పండ్లతోటల పెంపకం, గురించి మేకల షెడ్లు, గేదెల షెడ్లు కోళ్ళ షెడ్లు నిర్మాణం గురించి చేపల చెరువుల నిర్మాణం, గురించి ఫారం పండు, నిర్మాణం గురించి కొబ్బరి మొక్కల పెంపకం గురించి, అన్ని రకాల పనులకు సంబంధించి ఈ పథకం ద్వారా ప్రతి ఒక్క గ్రామంలో ప్రతి ఒక్క పేదవారికి ప్రత్యక్షంగా లబ్ధి చేకూరుతుంది అని విషయాన్ని కూలీలకి సవివరంగా తెలియజేశారు. ప్రతి ఒక్కరు, రైతులు, కూలీలు జాబు కార్డు ఉన్న లబ్ధిదారులు అందరూ కూడా ఈ పథకంలో ఉపయోగించుకోవాలని వారికి తెలియజేయడమైనది ఈ కార్యక్రమంలో ఫీల్ అసిస్టెంట్ సాంబశివరావుతో పాటు, 80 మంది కూలీలు పాల్గొన్నారు.



# సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, కార్యదర్శి, సిబ్బందికి సన్మానం

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని అక్కల్ చెడ గ్రామ సర్పంచ్ తూటి పావని రమేష్, ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్, వార్డ్ సభ్యులు ఆకుల అశోక్, ఇస్లావత్ స్వామి, ఈర్ల అనూష, భూక్య రవి, బొంత రజిత, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, ఎస్ఎంసి చైర్ పర్సన్ ఒంటరి అనిత, గ్రామ పంచాయతీ సిబ్బంది కరెడ్ల రాజు, నాయిని శేఖర్, బోనగిరి కొమ్మాలులను శుక్రవారం గ్రామ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశేరు రాజేందర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం సర్పంచులను ఎన్ని ప్రలోభాలకు బయ బ్రాంతులకు గురి చేసిన అవమానాలు చేసిన తలొగ్గకుండా గ్రామానికి సేవ చేయడమే లక్ష్యంగా పని చేసిన గ్రామ సర్పంచ్ తూటి పావని రమేష్, ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్, వార్డ్ సభ్యులను గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి సన్మానం చేయడం సంతోషంగా ఉందన్నారు. అలాగే గ్రామ సర్పంచ్ తూటి పావని రమేష్, ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్ లు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకులు సర్పంచులను నిర్లక్ష్యం చేస్తే కొంత మంది సర్పంచుల ఆత్మహత్యలకు కారణం అయిందని వారు ఆవేదన వ్యక్తం చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం లేకపోయినా గ్రామానికి వచ్చిన నిధులతో గ్రామాన్ని మా శాయశక్తులా అభివృద్ధి చేశామని అన్నారు. అదే విధంగా మా గ్రామానికి స్థానిక శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి అండ ఎల్లప్పుడు ఉంటుందని అన్నారు.ఎమ్మెల్యే దొంతి సహకారం మరవలేనిదని వారికి మేము మా గ్రామం ఎల్లప్పుడూ కృతజ్ఞతతో ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూక్య సురేష్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బొంత సురేష్, బాదావత్ వీరు నాయక్, ముత్యం భద్రయ్య,



పెద్దమ్మల రాజేందర్, లావుడ్య వెంకన్న, మంకు కర్నాకర్ రెడ్డి, దుడ్డె శోభన్, మాలోత్ బీమా, భూక్య రాజు, ఇస్లావత్ ఈర్యా నాయక్, తేజవత్ గడ్డి భద్రు, తేజావత్ శివ, అంగోత్ వీరు, ఒంటరి రాజు, ఈర్ల బిక్షపతి, మహిళ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షురాలు చిలుక రామక్క,మహిళలు పులిశేరు లక్ష్మి, మాజీ అధ్యక్షురాలు ఈర్ల వెంకటమ్మ, పడిదం రాకేష్, ఇస్లావత్ మోతె వీరు, ఇస్లావత్ వీరు, కిషన్, తేజవత్ రాజు, స్వామి, మాలోత్ రవి, కొమురయ్య, స్వామ్య, ఈర్ల వీరన్న, గొడిశాల రాజు, బాధవత్ సంతోష్, లావుడ్యా రాజు, పెద్దమ్మల సతీష్, బాధవత్ గణేష్, ఫీల్ అసిస్టెంట్ హాయాజ్, పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



హనుమకొండ టౌన్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 2): గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 9, 10 డివిజన్లలో నూతనంగా నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు శుక్రవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్లతో కలిసి శంకుస్థాపన చేశారు. 9వ డివిజన్లో వైస్రాయి బార్ నుండి ఐక్య ఫంక్షన్ హాల్ వరకు 50 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు డ్రైనేజీ పనులు, 10వ డివిజన్లోని లక్ష్మీపురంలో 30 లక్షలు వ్యయంతో సిసి రోడ్లు నిర్మాణం , సైడ్ డ్రైన్ నిర్మాణం తోపాటు కార్పొరేటర్ ఫండ్ తో డివిజన్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం నియోజకవర్గం లోని మొట్టమొదటిసారిగా 9, 10 వ డివిజన్లో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం చాలా సంతోషకరమని అన్నారు. వీటితో పాటుగా త్వరలో డివిజన్లో అనేక కార్యక్రమాలు చేపట్టి డివిజన్ అభివృద్దే లక్ష్యంగా ముందుకు పోతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకన్న, చీకటి శారదా ఆనంద్, వేముల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ నసీం జహాన్,డివిజన్ అధ్యక్షులు ఎస్. కుమార్ యాదవ్, మొహమ్మద్ జాఫర్, బంక సరళ తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధితో ఆదర్శంగా జీవించాలి



వేలేరు ఫిబ్రవరి 02సూర్య న్యూస్ : ఫాదర్ కిరణ్ నేటి పోటీ ప్రపంచంలో ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాల కోసం ఎంతోమంది నిరుద్యోగులు ఎదురుచూస్తూ తమ జీవితాలను ఆగం చేసుకుంటున్నారని అలా ఆగం కాకుండా స్వయం ఉపాధి మార్గాన్ని ఎంచుకొని సమాజంలో ఆదర్శవంతమైన జీవితాన్ని కొనసాగించడమే కాకుండా తమవంతుగా కొంతమందికి జీవనోపాధిని కల్పించడంలో ఆనందమయమైన జీవితం ఉంటుందని ఫాదర్ ఎర్ర కిరణ్ అన్నారు శుక్రవారం వేలేరు మండల కేంద్రంలోని అంబేద్కర్ సమీపంలో ప్రేమ ఇంటర్నెట్ సెంటర్ ను ప్రోప్రైటర్ సోంపల్లి ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో సోంపల్లి ప్రేమ్ కుమార్ ఫాదర్ కిరణ్ కుమార్ గ్రామమాజీ ఉపసర్పంచ్ ఎండి సద్దాం హుస్సేన్, జోగు ప్రసాద్ కేదారి సుదర్శన్ బుచ్చిరెడ్డి సోంపల్లి రవి సంధ్య స్వరూప దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థుల దుర్మరణం

## రెండు కుటుంబాల్లో అలుముకున్న విషాదఛాయలు

హనుమకొండ టౌన్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 2): కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ఇండియన్ ఆయిల్ బంక్ వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే హనుమకొండ హనుమాన్ నగర్ డబ్బాల ప్రాంతానికి చెందిన బొజ్జ విశ్వతేజ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 55వ డివిజన్ కోమటిపల్లి ప్రాంతానికి చెందిన తిప్పని సూర్యతేజ మరో స్నేహితునితో కలిసి రాత్రి కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రముఖ కళాశాల వద్దకు వెళ్లి తిరిగి ముగ్గురు మిత్రులు ఒకే బైక్ మీద తిరిగి ఇంటికి వెళ్తుండగా పోలీస్ స్టేషన్ సమీపంలోని ఇండియన్ ఆయిల్ బంక్ వద్ద బైక్ నడుపుతున్న వ్యక్తి అతివేగంగా నడుపుతూ బైక్ ను డివైడర్ కు తగలించడంతో వెనకాలే కూర్చున్న విశ్వతేజ, సూర్యతేజ ఇద్దరు ఎగిరి కింద పడడంతో ఇద్దరి తలలకు బలమైన గాయాలు అయి రక్తపు మడుగులో పడి ఉండడం గమనించి వారి వెనకాలే వస్తున్న వారి మిత్రులు తిరుమల్, సుదింద్ర ఇద్దరు వారిని ఎంజీఎం ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తుండగా విశ్వతేజ మరణించాడు. ఆ తర్వాత సూర్యతేజను అతని కుటుంబ సభ్యులు హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రి కి తరలించి వైద్యం చేయిస్తుండగా ఆయన మరణించారు. ఇద్దరు ప్రస్తుతం బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్నారు. ఇద్దరు మరి కొద్దీ రోజుల్లో బీటెక్ పూర్తి చేసి ఉద్యోగం సాధించి తల్లి దండ్రులకు చెదోడు వాదోడుగా ఉంటారు అనుకుంటే ఇద్దరు విద్యార్థులు ఒకేసారి రోడ్డు ప్రమాదంలో మరణించడంతో రెండు కుటుంబాలలో విషాదం అలుముకుంది. బొజ్జ విశ్వతేజ తండ్రి బొజ్జ



చంద్రమౌళి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇన్స్పెక్టర్ అబ్బయ్య కేసు నమోదు చేసి శవ పంచనామా చేయించడం జరిగింది. చేతికి అంద వచ్చిన కుమారులు చనిపోయిన వారి తల్లి దండ్రులను ఇన్స్పెక్టర్ అబ్బయ్య ఓదార్చారు. ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ ఇన్స్పెక్టర్ అబ్బయ్య మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, మద్యం సేవించి, హెల్మెట్ లేకుండా ఎట్టి పరస్థితుల్లో ఎవరు కూడా ఎటువంటి వాహనాలు నడపరాదని తెలిపారు. తల్లి దండ్రులు తమ పిల్లల పట్ల జాగ్రత్తగా వ్యవహరించి వారిని ఎపుడు ఒక కంట కనిపెట్టుకుంటూ ఉండాలని సూచించారు.

# విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, సాధారణ పరిపాలన అధికారులను కలిసిన పిఆర్ టియు నాయకులు



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని పిఆర్ టి యు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు కోరారు. స్థానికత ఆధారంగా 317 జీఓ బాధితులకు న్యాయం చేయాలని పండిట్, పిఈ టి మోడల్ స్కూల్, కస్తూరి భా పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ఉపాద్యాయ సమస్యలకు పరిష్కారం చూపించాలని హైదరాబాద్ సెక్రెటేరియట్ లో పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, సంఘ సమస్యలను పరిష్కారం చేయాలని సాధారణ పరిపాలన విభాగం శాఖ కార్యాలయంలో శాఖాధికారులకు వినతి పత్రాలను అందించారు. దీంతో వారు సానుకూలంగా స్పందించి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని హామీ ఇచ్చినట్లు పిఆర్ టియు తెలంగాణ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి పులి దేవేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్ టి యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏం.చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్.బిక్షం గౌడ్, గౌరవ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, జిల్లా బాధ్యులు నర్సింహులు ఉన్నారు.

# స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టిన విద్య



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): 16 చిం తల తండా, ధర్మ తండా, పుల్లయ్యబోడు తండ గ్రామాల స్పెషల్ ఆఫీసర్ గా ఐసిడిఎస్ ఎసిడిపిఓ విద్య బాధ్యతలు చేప ట్టారు. శుక్రవారం 16 చిం తల తండా గ్రామపంచా యతీ కార్యాలయంలో స్పెషలాఫీసర్ గా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఆదేశాల మేరకు ఆమె బాధ్యతలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చెల్పూర్ శివాలయం ధర్మకర్తల మండలి సభ్యుల ఎన్నిక

గణపురం,ఫిబ్రవరి02 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని సాంబమూర్తి దేవాలయం (శివాలయం) నూతన ధర్మకర్తల మండలి సభ్యులను నియమిస్తూ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాలతో శుక్రవారం ఎంపిక చేశారు. అధ్యక్షులుగా గ్రామానికి చెందిన రామదాసు ప్రభాకర్, సభ్యులుగా జెట్టి కనకరాజు,పొగాకు గోపి, రాసమడుగు శాంత, పొనగంటి మొగిలి లను ఎంపిక చేశారు నూతనంగా శివాలయం ధర్మకర్తల మండలికి ఎంపికైన చైర్మన్, సభ్యులను ఎంపీపీ కావటి రజిత రవీందర్ ఎంపీటీసీ పొన్నగంటి సుధర్మ మలహాల్ రావు సొసైటీ చైర్మన్ గండ్ర సత్యనారాయణరెడ్డి మాజీ సర్పంచ్ కొత్త వెంకన్న మాజీ ఎంపిటిసి బైరగోని తిరుపతి గౌడ్, శ్రీ శ్రీనివాస వర్తక సంఘం అధ్యక్షుడు వీరవేణి శ్రీనివాస్ యాదవ్, నాయకులు సూరినేని తిరుమల్ రావు, సంపత్ రావు లు అభినందించారు.

# ప్రభుత్వ విద్యా రంగం పట్ల కేంద్రానికి చిత్తశుద్ధి లేదు

### అబద్దాలతో కూడిన బడ్జెట్ ప్రసంగం

### ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు



భూపాలపల్లి టౌన్ ఫిబ్రవరి 02 మేజర్ న్యూస్ సూర్య:ప్రభుత్వ విద్యా రంగం పట్ల కేంద్రానికి చిత్తశుద్ధి లేదని దేశంలో మధ్యంతర బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ విద్యారంగంపై అబద్ధాలు మాట్లాడారని ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యకు సంబంధిత ఉత్పత్తులపై 18 శాతం జీఎస్టీ నుండి ప్రభుత్వం 5 శాతానికి తగ్గించిందని, తాము ఆయా వస్తువులపై జీఎస్టీ ఎత్తివేయాలని కోరుతున్నామని అన్నారు. మంత్రి ప్రసంగంలో ఉన్నత విద్యారంగంలో విద్యార్థినీల గ్రాస్ ఎన్రోల్మెంట్ 28 శాతం పెరిగిందనీ, సైన్స్,టెక్నాలజీ, ఇంజనీరింగ్, మెడికల్ విభాగాల్లో విద్యార్థినీల చేరిక 43 శాతంగా నమోదైందనీ ఇదే ప్రపంచంలో అత్యుత్తమమైనదనీ అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తమ ప్రభుత్వం విద్యార్థినీల చదువుల పట్ల అంకిత భావంతో లింగ సమానత్వం కోసం పనిచేస్తుందనడం ఒట్టి బూటకపు మాటలు అని తెలిపారు. 2014లో బిజెపి అధికారం చేపట్టిన నాటినుండి విద్యార్థినీలు చదువులకు దూరమయ్యారని, బిజెపి ప్రభుత్వానికి విద్యార్థినీల చదువుల పట్ల చిత్తశుద్ధి లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కేంద్ర విశ్వవిద్యాలయాల్లో, కేంద్రీయ విద్యాలయాల్లో నవోదయాల్లో విద్యార్థినీల చదువుల కోసం ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వైఖరిలో మార్పు రావాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

### దడవాయి యూనియన్ ఆధ్వర్యంలో

## నూతన క్యాలండర్ ఆవిష్కరణ

### క్యాలండర్ ను ఆవిష్కరించిన యూనియన్ అధ్యక్షులు ఈటెల దేవేందర్



వరంగల్ టౌన్ , ఫిబ్రవరి 2,: క్రైమ్ వరల్ 2024 నూతన సంవత్సర క్యాలండర్ ను వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్, పత్తి యార్డ్ లో దడవాయి యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున యూనియన్ అధ్యక్షులు ఈటెల దేవేందర్, ఉపాధ్యక్షులు బోనాల వీరన్న, ప్రధాన కార్యదర్శి సోల రవి తో పాటు యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు ఈటెల దేవేందర్ మాట్లాడుతూ ' క్రైమ్ వరల్ 'నూతన సంవత్సర 2024 క్యాలండర్ చూడ ముచ్చటగా ఉందని, పేజీలు మంచి కలర్ ఫుల్ గా ఉన్నాయని, ఈ క్యాలండర్ ను మా చేతుల మీదుగా ఆవిష్కరించడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు. 'క్రైమ్ వరల్డ్'దిన పత్రిక 'ప్రజల గొంతుక' అని, 30 సంవత్సరాలుగా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజల పక్షాన నిలిచి కథనాలు రాసే పత్రిక ప్రజల గొంతుక అని ఆయన అన్నారు. ముందుగా 'క్రైమ్ వరల్ 'తెలుగు దిన పత్రిక యాజమాన్యానికి అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. ప్రధాన కార్యదర్శి సోల రవి మాట్లాడుతూ 'క్రైమ్ వరల్ 'తెలుగు దిన పత్రిక సిబ్బందికి మా హృదయ పూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నానని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలియజేస్తూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మంచి కథనాలు రాస్తున్నారని' క్రైమ్ వరల్ 'దిన పత్రికను అభినందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బోనాల వీరన్న, కార్యదర్శి సోల రవి,సహాయ కార్యదర్శి తూర్పాటి రామకిషన్, కోశాధికారి రంగు రవీందర్, ఆర్గనైజర్ ఎస్.వినోద్ కుమార్, నిమ్మాని నాంపల్లి, దుర్గయ్య, తూర్పాటి వీరాస్వామి, కందికొండ రాజేందర్, ఎ.కుమారస్వామి, జక్కు నాగరాజు, టి.సతీష్, పి.కొమ్మాలు, కె.మురళి, ఎస్.సదానందం, బి.రాజు, డి.ప్రభాకర్, కృష్ణ, పరమేశ్వర్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

### పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో

### బిఆర్ఎస్ అభ్యర్థిని బలపరచాలి



భూపాలపల్లి టౌన్ ఫిబ్రవరి 02 మేజర్ న్యూస్ సూర్య: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ల్లో టిఆర్ఎస్ పార్టీ అ భ్యర్థిని బలపరచాలని ఆ పార్టీ భూపాలపల్లి ప ట్టణ అధ్యక్షులు కటకం జనార్ధన్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పట్టభద్రులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని పల్లా రాజేశ్వర్ రెడ్డి రాజీనామా చేసిన సందర్భంగా ఏర్పడిన ఖమ్మం, వరంగల్ నల్లగొండ ఎమ్మెల్సీ స్థానానికి త్వరలో ఎన్నికలు జరగను న్నాయని తిరిగి పార్టీ బలపరిచిన అభ్యర్థి ని భారీ మెజారిటీ తో గెలిపించుకొని కెసిఆర్ కు బహుమతిగా ఇవ్వాలని జనార్ధన్ అన్నారు. అందుకోసం పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు కష్టపడి ఫిబ్రవరి 06 వ తేదీ లోగా ఓటు హక్కు నమోదు చేయించి పార్టీ అభ్యర్థి ని అత్యధిక మెజారిటీ తో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిబి చారి, బైరెడ్డి లక్ష్మారెడ్డి, కరీం, దుగ్యాల కిషన్ రావు, నాగుల రాజిరెడ్డి,రాపాలా రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## సహృదయ ఆచార్యులు

## -బన్న అయిలయ్య

### డాక్టర్ అంపశయ్య నవీన్

హనుమకొండ టౌన్ ఫిబ్రవరి 02 మేజర్ న్యూస్ సూర్య:ఆంధ్ర దేశంలో ఎంతో మంది పరిశోధక విద్యార్థులకు దిశా నిర్దేశనం చేయడమే కాకుండా ప్రతి ఒక్కరిని ప్రేమతో పలకరించి వారిలో నూతన ఉత్సాహాన్నిచ్చే సహృదయ ఆచార్యులు బన్న అయిలయ్య అని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ అంపశయ్య నవీన్ అన్నారు. శుక్రవారం యూనివర్సిటీ ఆరట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న అయిలయ్య జన్మదినాన్ని పురస్కరించుకుని ఆరట్స్ కళాశాల తెలుగు శాఖాధిపతి డాక్టర్ చిర్ర రాజు గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి నవీన్ ముఖ్య అతిథిగా పాల్గొని బన్న అయిలయ్య చిత్ర పటాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన కవిత్వం లో మట్టిముద్ద ను నేను అని చెప్పుకున్నా అయిలయ్య నేడు వజ్రపు తునుక అని పేర్కొన్నారు. ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండే లక్షణం, గురువుల పట్ల విధేయత, విద్యార్థుల పట్ల ప్రేమ వాత్సల్యం కనబరిచి తనను తాను ఉన్నతీకరించుకోని ఉన్నతస్థాయికి చేరుకోవడం గొప్ప విషయమని అన్నారు. అనేక కష్టాల కడలి నుండి కష్టపడి ఎదిగి వచ్చిన ఆయన జీవితం ఎంతో మంది కి స్ఫూర్తిదాయకమని తెలిపారు. ప్రస్తుత కాలంలో పరిపాలన పదవులు ముళ్ళకీరిటం లాంటిదని అలాంటి పరిస్థితుల్లో దాదాపు ఏడు సంవత్సరాలు అప్రతిహతంగా ఆరట్స్ కళాశాల ప్రిన్సిపాల్ గా కొనసాగడం వృత్తి పట్ల ఆయన అంకిత భావానికి నిదర్శనమని తెలిపారు.తర్వాత కేక్ కట్ చేసి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆచార్య బన్న అయిలయ్య మాట్లాడుతూ మనిషి పుట్టుక ఎవరికి తెలియదు కానీ జీవించిన కాలం ఏ రంగంలో పని చేసిన అంకిత భావంతో పని చేసి సమాజ అభివృద్ధికి దోహదపడాలని తెలియచేస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ హనుమంత్, డాక్టర్ మామిడి లింగయ్య, డాక్టర్ చింతం ప్రవీణ్, డాక్టర్ ఫిరోజ్, డాక్టర్ కనకయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



### నర్సింగరావును పరామర్శించిన

### మాల మహానాడు నాయకులు

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సాధు నర్సింగరావు తమ్ముడైన సాదు చిరంజీవి ఇటీవల అకాల మరణం చెందగా విషయం తెలుసుకున్న మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కోతి విష్ణు ఆధ్వర్యంలో అతని స్వగృహానికి వెళ్లి అతనితో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అతని కుటుంబానికి 1క్వింటాల్ బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ న్యాయవాది మోటురి రవి, జిల్లా కార్యదర్శి కూనమల్ల కమలాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు పోతరాజు నర్సయ్య, డివిజన్ అధ్యక్షుడు పత్రి కుమారస్వామి, మాల మహానాడు సాంస్కృతిక విభాగం నాయకుడు పడిందం రాజేందర్, చెన్నారావుపేట మండల అధ్యక్షుడు కడగండ్ల యాకయ్య, నర్సంపేట మండల అధ్యక్షుడు ఆశోధ నర్సింగం, నెక్కొండ మండల అధ్యక్షుడు భక్కి కుమారస్వామి, నెక్కొండ మండల ప్రధాన కార్యదర్శి కారు కరుణాకర్, సాధు రాజు, సాధు శ్రీను, సాధు కుమారస్వామి, సాధు శివ, సాధు అనిల్, తదితరులు పాల్గొన్నారు.

### పలు జడ్పీ హైస్కూల్స్‌ను ఆకస్మికంగా

### తనిఖీ చేసిన డీఈవో రామారావు



కేసముద్రం, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు శుక్రవారం మండలంలోని కేసముద్రం స్టేషన్,ఉప్పరపల్లి, కేసముద్రం విలేజ్, కోమటిపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ తో పాటు మహమూద్ పట్నం లోని కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలలోని 10వ, తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, మెలకువలు వివరించారు. విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా చదివి ఆయా సబ్జెక్టులలో కలిగిన సందేహాలను సంబంధిత ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేయించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులకు దిశా నిర్దేశం చేశారు. కేసముద్రం విలేజ్ హైస్కూల్లో విద్యార్థులకు ది రైల్వే మెన్ సినిమా క్లిప్పింగ్ చూపించి అందులో భోపాల్ గ్యాస్ దుర్ఘటనలో నష్ట నివారణకు తెగుచూపిన రైల్ పైలెట్, స్టేషన్ మాస్టర్ తెగువను కొనియాడుతూ ఇది 10 వ తరగతి సాంఘిక శాస్త్రం లోని పాఠ్యాంశమని డీఈఓ రామారావు విద్యార్థులకు గుర్తు చేశారు. విద్యార్థులు చేరుకునే ఉన్నత శిఖరాలకు 10 వ తరగతి ఫలితాలే తొలిమెట్టు అని డీఈవో ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో ముదిగిరి సదయ్య,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల నోడల్ హెచ్ఎం. కొత్త జగన్మోహన్ రెడ్డి, విజయ సుశీల,రాజు తోపాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# గర్భిణీ స్త్రీలకు పండ్ల పంపిణీ



మొగుళ్లపల్లి ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్ సూర్య: గర్భిణీ స్త్రీలు మానసిక ప్రశాంతతో పాటు తాజా పండ్లు, పౌష్టిక ఆహారం భుజించి ఆరోగ్యంగా ఉండాలని మొగుళ్లపల్లి ఎస్ఐ తీగలమాధవ్ గౌడ్ గర్భిణీలకు సూచించారు.

## పాల్గొన్న మొగుళ్ళపల్లి ఎస్ఐ మాధవ్

శుక్రవారం మొగుళ్ళపల్లి మండలంలోని మెట్టుపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో గర్భిణీ మరియు బాలింత స్త్రీలకు పండ్ల పంపిణీ కార్యక్రమం ఎస్ఐ చేతుల మీదుగా నిర్వహించారు. మెట్టుపల్లి గ్రామానికి చెందిన గజ్జి రాజ్ కుమార్, ఏకాంబ రామారావు, తెప్పరాజు, జనగాం శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా మొగుళ్ళపల్లి ఎస్ఐ మాధవ్ గౌడ్ పాల్గొని గర్భిణీ స్త్రీలతో పాటు బాలింతలకు మరియు విద్యార్థులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఐ మాట్లాడుతూ సామాజిక సేవ ద్వారా గ్రామాలలో నిరుపేదలకు సేవలందిస్తున్న గజ్జి రాజ్ కుమార్, రామారావు, జనగాౌ శ్రీను, తెప్పరాజులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మెట్టుపల్లి ఎంపీటీసీ మంద సుధాకర్, మాజీ ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షుడు మంద స్వామి, మాజీ ఉప సర్పంచ్ లక్ష్మణ్, స్కూల్ హెడ్మాస్టర్ విష్ణుమూర్తి, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, నాయకులు పాల్గొని మొగుళ్ళపల్లి ఎస్ఐ మాధవ్ గౌడ్ ను ఘనంగా శాలువాతో సత్కరించారు, ఈ కార్యక్రమంలో కారోబార్, ఫీల్ అసిస్టెంట్ తో పాటు గ్రామ ప్రజలు, పుర ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్పంచులకు ఆత్మీయ వీడ్కోలు



మహాముత్తారంఫిబ్రవరి 2 మహా ముత్తారం మేజర్ సూర్య: సర్పంచ్ ల పదవీ కాలం ముగిసిన సందర్భంగా ఐదు సంవత్సరాలు తమ గ్రామంలో చేసిన సేవలకు గుర్తింపు గా శుక్రవారం మహా ముత్తారం రైతు వేదికలో ఎంపీపీ రత్నం సుభద్ర అధ్యక్షతన వారికీ కార్యదర్శులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రాదేశిక నియోజక వర్గ సభ్యులు లింగమల్ల శారద విశిష్ట అతిథిగా హాజరు అయిమాట్లాడారు. సర్పంచ్ ల పదవీ కాలం లో చేసిన పనుల కు సంబంధించి పెండింగ్ లో ఉన్న బిల్లుల మంత్రి దృష్టికి తీసుకెళ్లి చెల్లింపు అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. మండల పరిషత్ అధ్యక్షులు రత్నం సుభద్ర మాట్లాడుతూ నిన్నటి తొ పదవీ కాలం పూర్తి అయిన సర్పంచ్ లు పదవీ బాధ్యతలు లేవని బాద పడకుండా ప్రజలలో ఉండి సేవ చేసి మళ్లీ ఎన్నికల బరిలో నిలిచి ఏదో ఒక పదవి పొందాలని అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు మాట్లాడుతూ సర్పంచ్ ల ఎన్నికైనప్పటి నుండి ఇప్పటి వరకు ఇక్కడ పని చేయడంతో అందరూ ఆత్మీయంగా ఉండటం ప్రస్తుతం ఈ పదవీ కాలం పూర్తి కావడం బాధగా ఉందని కానీ వీరి పీరియడ్ లో చేపట్టిన స్మశాన వాటిక, సెగ్రిగేషన్ షెడ్, డంపింగ్ యార్డ్, పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాంగణం రైతు వేదిక మొదలగు పనులు చిర స్థాయిగా ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్ రావు ఈడీ యస్ సి కార్పోరేషన్ భూపాల్ పల్లి, తహసీల్దార్ డి శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి యం శ్రీనివాస్ రావు, పిఆర్ ఏఈ యం రమేష్ బాబు, మండల వ్యవసాయ శాఖ అధికారి సతీష్ కుమార్ , గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఈజియస్ సిబ్బంది మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ సింధు ప్రియకు సన్మానం



దేవరుప్పుల ఫిబ్రవరి 02 (మేజర్ న్యూస్ సూర్య): తెలంగాణ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించింది. సర్పంచ్ ల పదవీ కాలం ముగియడంతో గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ ల స్థానంలో ప్రత్యేక అధికారుల ను జిల్లా ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు నియమించారు. అందులో భాగంగానే శుక్రవారం మండలంలోని సింగరాజుపల్లి, నీర్మాల, రామరాజుపల్లి, ధరావత్ తండా గ్రామాలకు బాధ్యతలు చేపట్టిన వెటర్నరీ శాఖ విఎస్ఏ డాక్టర్ సింధుప్రియ నూతన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సింగరాజుపల్లిలో వైస్ ఎంపీపీ కత్తుల విజయ్ కుమార్ రెడ్డి, నీర్మాల లో ఎంపీటీసీ మేడ కళ్యాణి వెంకటేష్ లు వేరు వేరుగా శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో పిఏసీఎస్ చైర్మన్ రమేష్ రెడ్డి మాజీ ఉప సర్పంచ్ చిన్న బుచ్చిరెడ్డి మాజీ వార్డ్ కొంగరి రాములు చింతల రేణుక రాపాక సోమనర్సమ్మ మాజీ ఎంపిటిసి బిక్షపతి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ద మల్లారెడ్డి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మేకపోతుల నరసింహా గ్రామ కార్యదర్శి గోరిగే సంపత్ కుమార్ కారోబార్ దయాకర్ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పనుల పరిశీలన

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పర్మర్ పింకేశ్ కుమార్



జనగామ ప్రతినిధి ఫిబ్రవరి 02 మేజర్ న్యూస్ (సూర్య): పెద్దరాంచర్ల గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పనులను అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్ పరిశీలించారు. ఇందులో భాగంగా ఈజీఎస్ దినోత్సవం సందర్భంగా ఉపాధి హామీ కూలీలను సత్కరించారు. అలాగే కేక్ కట్ చేశారు. అనంతరం బచ్చన్నపేట మండలంలోని అలింపుర్ గ్రామ పంచాయతీలో హరిత హారం నర్సరీని సందర్శించి పనులను పర్యవేక్షించారు. అంతకు ముందుకార్యాలయంలోని దస్త్రాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డీపీవో రంగాచారి, జెడ్పీ సీఈఓ అనిల్ కుమార్, డీఆర్డీవో మొగులప్ప, తదితరులు పాల్గొన్నారు,

## ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు

మజాదేవపూర్, ఫిబ్రవరి 2. మేజర్ న్యూస్ సూర్య, మహాదేవపూర్ మండల కేంద్రంలో ని శ్రీ గర్భ గౌరీ ఆలయ అభివృద్ధి కి నిధులు మంజూరు అయినట్లు ఆలయ చేర్మెన్ మాడుగుల చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు,కార్యదర్శి నర్సింహాస్వామి, తెలిపారు. ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఆలయ అభివృద్ధి కి జడ్పీటీసీ చొరవతో నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు, ఆలయం కు వచ్చే భక్తులకు మంచినీటి సౌకర్యం కొరకు బోరు, షెడ్ నిర్మాణం చేపట్టానున్నట్లు వారు తెలిపారు.

# ఎమ్మెల్సీ ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

## యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు అల్లం గణేష్



కేసముద్రం, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ (సూర్య): నల్గొండ- వరం గల్- ఖమ్మం జిల్లాల పట్టబద్రుల ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో గ్రాడ్యుయేట్స్ (పట్టభద్రులు) అంద రూ తమ ఓటును ఈనెల 6వ, తేదీ లోపు నమోదు చేసుకోవాలని యువ జన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షు లు అల్లం గణేష్ కోరారు. శుక్రవారం అల్లం గణేష్ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భం గా కొత్తగా ఓటు కోసం నమోదు చేసుకునే వారితోపాటు, ఇంతకుముందు ఓటు వేసిన వారు సైతం మరల తమ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు.



## ఋూపదిఖలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

### విద్యార్థులకు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచన




నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య): పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.శుక్రవారం లక్నేపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించి ఓరియంటేషన్ 2024 కార్యక్రమాన్ని, బోధిస్తున్న తీరును పరిశీలించారు. జనవరి 31 నుండి ఫిబ్రవరి రెండో తేదీ వరకు మూడు రోజులపాటు జిల్లా వ్యాప్తంగా ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీవితంలో 10వ తరగతి తొలిమెట్టు లాంటిదని, విద్యార్థులు ఇష్టపడి చదివి పరీక్షల్లో మంచి ర్యాంక్ సాధించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి పదవ తరగతిలో 100% ఉత్తీర్ణతతో పాటు ఉత్తమ గ్రేట్ పొందేలా బోధించాలని కలెక్టర్ కోరారు. విద్యార్థులు అత్యధిక జిపిఏ 10/10 సాధించే మెలకువలు పాటించాలని సూచించారు రాబోయే 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో భయం, ఆందోళన లేకుండా ధైర్యంతో పరీక్షలు రాయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ ఆధికారి వాసంతి, ఎంఈఓ రత్నమాల హెడ్మాస్టర్ మాధురి, రిసోర్స్ పర్సన్స్ ఇతరులు పాల్గొన్నారు.

## సంగెం మండల గ్రామాలకు ప్రత్యేక అధికారుల నియామకం

సంగెం ఫిబ్రవరి 02(మేజర్ న్యూస్ సూర్య): సంగెం మండలంలోని 33 గ్రామాలకు గెజిటెడ్ హోదా కలిగిన ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించింది. సంగెం, కుంటపల్లి, కాట్రపల్లి గ్రామాలకు తహసిల్దార్ రాజ్ కుమార్,గవిచర్ల, రామచంద్రాపురం, షాపూర్ గ్రామాలకు ఎంపీడీవో రవీందర్, మొండ్రాయి ,ముమ్మడివరం, గొల్లపల్లి గ్రామాలకు ఏఈ(పిఆర్) రమేష్ కుమార్, లోహిత, పెద్ద తండా, గుంటూరు పల్లి గ్రామాలకు ఏవో యాకయ్య, నల్లబెల్లి, నార్లవాయి, బాలు నాయక్ తండ గ్రామాలకు ఏఈ ఐబి ఎండి హమీద్, బిక్కూజు నాయక్ తండ, ఎల్గూర్ రంగంపేట, ఎల్గూర్ స్టేషన్ గ్రామాలకు హార్టికల్చర్ అధికారి తిరుపతి, తిమ్మాపూర్, నర్సానగర్,గాంధీ నగర్ గ్రామాలకు ఏఈ ఈ ఐ బి ఇరిగేషన్ అధికారిని రోహిణి, చింతలపల్లి, కృష్ణానగర్, వంజరుపల్లి గ్రామాలకు ఏఈఈఐ బి ఇరిగేషన్ అధికారి సాయిరాజ్, పల్లార్గూడ పోచమ్మ తండా విఆర్ఎన్ తండా గ్రామాలకు ఏఈ(ఆర్ డబ్ల్యు ఎస్) వేణు, కాపుల కనపర్తి, వెంకటాపూర్,ఆశాల పెల్లి గ్రామాలకు ఎంపీఓ కొమురయ్య, తీగరాజుపల్లి సోముల తండా కొత్తగూడెం గ్రామాలకు డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్ లను ప్రభుత్వం నియమించింది. సర్పంచుల పదవి కాలం ఒకటవ తేదీన ముగిసింది. దీంతో ప్రత్యేక అధికారులు అయా గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో బాధ్యతలను చేపట్టనున్నారు.

# అనుమతి లేని విత్తనాలు అమ్మితే ఇక అంతే సంగతులు



### నాణ్యత విషయంలో అలసత్వం వహించద్దు వ్యవసాయ అధికారి రాంజీ నాయక్

బయ్యారం ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండలంలోని కొత్తపేట, గందంపల్లి గ్రామ పరిధిలో మండల వ్యవసాయ అధికారి రాంజీ నాయక్ ఆకస్మిక పర్యటన చేశారు శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో బిస్మిల్లా ఫెర్టిలైజర్స్ అండ్ సీడ్స్ మరియు మదీనా ట్రేడర్స్ షాపులలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో భాగంగా స్టాక్ రిజిస్టర్లు, ఇన్వాయిస్ లు, డెలివరీ చాలానాలు, క్యాస్ బిల్స్, స్టాక్ బోర్డ్స్, ధరల పట్టికలు పరిశీలించారు అలాగే నకిలీ పురుగు మందులు, పర్మిషన్ లేని పురుగు మందులు, లేబుల్స్, నాణ్యత లేని పురుగు మందులు ఏమైనా అమ్ముతున్నారాని పరిశీలించారు. అంతేకాదు గుంటూరు నుండి వచ్చే బయో మందులు షాపుల్లో పెట్టుకుని అమ్ముకోకూడదని హెచ్చరించారు. స్టాక్ బోర్డ్, ధరల పట్టిక స్టాక్ రిజిస్టర్ అప్డేట్ లేనందున ఆగ్రహం వ్యక్తం చేశారు. పురుగుమందుల షాప్ యజమాను, డీలర్లు ఎవ్వరైనా నకిలీ పురుగు మందులు గాని, పరిమిషన్ లేని పురుగుమందులు గాని అమ్మినట్లయితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.


# కాంగ్రెస్ పార్టీకి, ప్రవీణ్ నాయక్‌కి సంబంధం లేదు

### పార్టీ వ్యతిరేక శక్తులకు,పార్టీలో స్థానం లేదు
### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య



బయ్యారం ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో క మండల అధ్యక్షుడు కంబాల ముసలయ్య ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ, బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 6 గ్యారంటీ పథకాలు అభయహస్తం ప్రజపాలన పేరుతో ధరకాస్తులు స్వీకరించి ప్రజలకు సంక్షేమ పథకాలు అందెవిధంగా చూడాలి అనే సదుద్దేశంతో ధరకాస్తులు స్వీకరించి ప్రజలకు ఆరు గ్యారంటీ పథకాలు అందేలా పార్టీ నాయకులు చూడాలని బయ్యారం మండల కేంద్రంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరుగుతున్న క్రమమంలో భూక్యా ప్రవీణ్ జిల్లా కార్యాదర్శి అతను అనుచరులు మండల అధ్యక్షులపైకి దూసుకు వచ్చి పచ్చి బూతులు తిడుతూ బల్లా ఎత్తి




తేది .02 02 2024

చంపుతామని భయభ్రాంతులకు గురిచేసిన విషయంపై జిల్లా పార్టీ మండల కాంగ్రెస్ పార్టీ బాధ్యులను వివరణ కోరగా పూర్తి సమాచారం ఇవ్వడం జరిగింది ఇట్టి విషయంపై పూర్తి వివరాలను జిల్లా పార్టీ తెలుసుకొని భూక్యా ప్రవీణ్ అనే వ్యక్తిని కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించినట్లు మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి గారు లెటర్ ఇవ్వడం జరిగింది.ఈ రోజు నుండి భూక్య ప్రవీణ్ నాయక్ కు కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని బయ్యారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గమనించగలరని బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య యాదవ్ ప్రకటన విడుదల చేశారు.